# ఎనిమిదేండ్ల తరువాత....

"అష్టవర్షా భవేత్ కన్యా ..............



అందరూ మహిళా సభ్యులుగల హైదరాబాదు, చేవెళ్ళ బ్లాకులోని మహారాజుపేట పంచాయతీ.

★ ★ ★

అంత చిన్నతనములోనే పెండ్లిచేసే బాల్య వివాహ సంప్రదాయము యిప్పుడు లేదు. అది ఇప్పుడు ప్రాథమిక విద్య పూర్తిచేసేయీడు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడి ఎనిమిదేండ్లు నిండినది. ప్రణాళికలద్వారా అభివృద్ధి సాధించే కృషిలో ప్రాథమికదశ గడిచి మాధ్యమికదశ ప్రవేశించినది. రాబోయే ప్రణాళికలలో యితోధికమైన అభివృద్ధి సాధనకై ప్రయత్నము ప్రారంభమైనది.

★ ★ ★

## ఈ ఎనిమిదేండ్లలో మన రాష్ట్రము ఏమి సాధించినది?

| | 1956 నవంబరు 1-వ తేదీన | ఎనిమిదేండ్ల తరువాత ........... |
|---|---|---|
| రాష్ట్ర ఆదాయము | రూ. 857.61 కోట్లు | రూ. 1323.30 కోట్లు |
| తలసరి సగటు ఆదాయము | రూ. 255.85 „ | రూ. 354.31 „ |
| ప్రణాళిక పెట్టుబడి | రూ. 180.59 „ | రూ. 312.66 „ |
| రాష్ట్ర బడ్జెటు | రూ. 61.08 „ | రూ. 136.00 „ |
| ఆహార ధాన్యాల ఉత్పత్తి | 54.21 లక్షల టన్నులు | 76 లక్షల టన్నులు |
| విద్యుచ్ఛక్తి లభించిన గ్రామాలు - పట్టణాలు | 685 | 4429 |
| విద్యా సంస్థలు (సాధారణవిద్య - వృత్తివిద్య) | 30,005 | 38,047 |
| కళాశాలలు | 98 | 132 |
| ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు | 36 | 285 |
| సమాజ వికాస కేంద్రాలు | 55 | 321 |
| గ్రామాలలోని కమ్యూనిటీ రేడియో సెట్లు | 1762 | 10,649 |

1964-65 సంవత్సరములో వ్యవసాయ విశ్వ విద్యాలయము స్థాపించబడినది.

పరిపాలనా సామర్థ్యం పదిలపరిచేందుకే - పొదుపుచర్యగా బ్లాకుల పునర్నిర్మాణము జరిగినది.

15,223 గ్రామ పంచాయతీలలో, 7,177 పంచాయతీలకు - సుమారు 47 శాతం - ఏకగ్రీవ ఎన్నికలు జరిగినవి. పంచాయతీరాజ్య ప్రగతికి యిదొక శుభసూచన. అందరూ మహిళా సభ్యులుగల పంచాయతీలు 11 ఏర్పడినవి. వీటిలో కూడా ఎన్నిక ఏకగ్రీవముగా జరిగినది.

రూ. 139 కోట్లు ఖర్చుకాగల నాగార్జునసాగర్ ప్రాజెక్టు కార్యక్రమము వేగంగా జరుగుచున్నది. ఆనకట్ట నిర్మాణపుపని సుమారు 62 శాతం పూర్తి అయినది.

పరిశ్రమల రంగంలో - భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ - సింథటిక్ మందుల ఫ్యాక్టరీకూడా - హైదరాబాదువద్ద డిఫెన్సు ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీ - హిందూస్థాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీ ఆయుధవ విభాగంకూడా ప్రారంభింపబడినవి.

**"భేష్" అనిపిస్తుంది యిది చూడగానే.**
**నిజానికి యిది ప్రగతికి ప్రారంభము మాత్రమే.........**

ఇంకా ఎక్కువ అభివృద్ధికి - ఉన్నత లక్ష్యాల సాధనకూ అందరం తీవ్రంగా కృషిచేద్దాం - ఈ ప్రణాళికా యుగంలో సర్వ సమృద్ధికి పాటుపడదాం.



పైకిలేస్తున్న నాగార్జున సాగర్ డాం.

**సమాచార - పౌర సంబంధ శాఖ - ఆంధ్ర ప్రదేశ్**

